## జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విజన్ హైస్కూల్ విద్యార్థి త్రుషిత



యాడికి, అక్టోబర్ 21(అనంత ప్రభ)

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి అండర్ 17 విభాగంలో వాలీబాల్ క్రీడ నందు డిస్ట్రిక్ట్ లెవెల్ కాంపిటీషన్స్ కి విజన్ హై స్కూల్ విద్యార్థి తృషిత ఎంపిక కావడం జరిగిందని విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. డివిజన్ స్థాయి పోటీల్లో యాడికి జట్టు వడుగూరు మరియు గుంతకల్లు జట్లను ఓడించి గుత్తి జట్టుతో ఫైనల్స్ లో తలపడగా, యాడికి జట్టు ఫైనల్స్ లో గుత్తి జట్టును 25 -15, 25 -12 పాయింట్లు తేడాతో ఓడించి జిల్లా స్థాయి పోటీలకు యాడికి జట్టు ఎంపిక కావడం జరిగింది. యాడికి వాలీబాల్ జట్టులో తృషిత అత్యుత్తమ ప్రదర్శన కనపరచి జిల్లా స్థాయి పోటీలలో ఎంపికైనది, క్రీడాకారులను విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, ఉపాధ్యాయ బృందం అమర్, శేఖర్, ప్రసాద్ మరియు తోటి విద్యార్థులు అభినందించారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, అక్టోబర్ 21(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తల ప్రసాద్ తెలిపారు. కీర్తిశేషులు బాల ప్రభాకర్ (సుధాకర్)భార్య బాల వెంకటలక్ష్మి పెద్ద కుమార్తె నాగ నందిని, చిన్న కుమార్తె రాజేశ్వరి, స్నేహితురాలు మిద్దె లక్ష్మీదేవి వీరి కుటుంబము పెద్ద కుమార్తె నాగనందినికి ఉద్యోగం వస్తే ఆశ్రమంలో అన్నదానం చేయాలని, అనుకున్నట్టుగానే ఉద్యోగం వచ్చిన సందర్భంగా అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేయించి కుటుంబం అంతా కలిసి అన్నదానం చేశారు .ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.


## తిమ్మరాజు భౌతికాయానికి నివాళులర్పించిన




మడకశిర, అక్టోబర్ 21(అనంత ప్రభ)

గుడిబండ మండలం మోరుబాగల్ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకుడు గిరియప్ప కుమారుడు మెకానిక్ తిమ్మరాజు వయస్సు 40 సంవత్సరాలు గత కొద్దిరోజుల క్రితం నుండి అనారోగ్యంతో బాధ పడుతూ బెంగళూరు విక్టోరియా ఆసుపత్రి నందు చికిత్స పొందుతూ ఈ రోజు అకస్మిక మరణం చెందినారు. విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప మోరుబాగల్ గ్రామానికి చేరుకొని తిమ్మరాజు భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మీకు అండదండలుగా ఉంటుందని మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిప్పేస్వామి, పంచాయతీ అధ్యక్షులు రామకృష్ణ హెగ్డే, వార్డు మెంబెర్ గోవిందప్ప, ఎమ్ ఎచ్ బాబు, మంజునాథ్, సోమశేఖర్, దుర్గేష్ తదితర వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

## స్పైస్ అండ్ రైస్ రెస్టారెంట్ దీపావళి లక్ష్మీ పూజ



ఉరవకొండ, అక్టోబర్ 21 (అనంత ప్రభ)

ఉరవకొండ రంగా ట్రేడర్స్, మరియు స్పైస్ అండ్ రైస్ రెస్టారెంట్,వారి దీపావళి లక్ష్మీ పూజకు హాజరైన లత్తవరం గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ బోధపాటి గోవిందప్ప. పూజా కార్యక్రమం అనంతరం మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



యాడికి, అక్టోబర్ 21(అనంత ప్రభ)

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బత్తలపల్లి ఆర్డిటి వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి మరియు సభ్యులు పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రజల శ్రే-యస్సు రక్షణ కోసం విధినిర్వహణలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ వారి సేవా భావాన్ని కొనసాగించేందుకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని, ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది దాకా రక్తదానం చేశారని తెలిపారు. అనంతరం లయన్స్ క్లబ్ సభ్యులు ఆర్ డి టి వారికి మరియు విశ్రాంత ఆర్మీ జవాన్లైన మాదాల రాజశేఖర్, మాదాల రవికుమార్ లను ఘనంగా సన్మానించారు. లింగాల అజయ్ జ్ఞాపకార్థం వారి స్నేహితులు 20 మంది రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి రామ్ నాథ్, ట్రెజరర్ అల్లా బకాష్ ఫాస్ట్ జోన్ చైర్మన్ రవి కుమార్ రెడ్డి, పాస్ట్ ప్రెసిడెంట్ చల్లా సూర్యనారాయణ, రవి ప్రసాద్, సత్యనారాయణ, కులశేఖర్, ఇస్మాయిల్, ఎల్ఐసి ప్రసాద్, శేషానంద రెడ్డి, రామకృష్ణ, లియో సభ్యుడు మంజునాథ్ మరియు లింగాల అజయ్ స్నేహితులు నవీన్ కుమార్, మల్లికార్జున, నసురుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## గీత పనివారుల సంఘం నేటికీ 68 సంవత్సరాలు పూర్తి



శింగనమల, అక్టోబర్ 21(అనంత ప్రభ)

బొమ్మ గాని ధర్నబిక్షం స్థాపించిన ఆంధ్ర ప్రదేశ్ గీత పనివారుల సంఘం నేటికీ 68 సంవత్సరాలు పూర్తి అయినది. 19 20 అక్టోబర్ 2025న 68వ ఆవిర్భావ దినోత్సవ అనంతపురం నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ ఉమా నగర్ పాతూర్ అనంతపురం గీత పనివారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈడిగ రఘు అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి రాష్ట్ర చేతి వృత్తి దారుల సమాఖ్య సి లింగమయ్య అయ్యా బొమ్మ గాని ధర్నబిక్షం ఉపన్యాసం శ్రమ విభజనలో భాగంగా వృత్తులు ఆధారంగా కులాలు ఏర్పడ్డాయి 1957 సంవత్సరంలో గీత పనివాళ్ల మహాసభను అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గా ఎన్నుకున్నారు దున్నే వాడికి భూమి కళ్ళు గీసే వాడిని చెట్టు అనే నినాదంతో తాటి ఈత వనాలు అభివృద్ధి చేస్తారు చెట్లు మీద నుంచి కిందపడి మరి 1500 ఎక్స్ గ్రే వికలాంగుడు అయితే ₹1000 ఎక్స్ గ్రే ఇప్పించారు. కార్మికులకు గుర్తింపు కార్డులు 50 సంవత్సరాలకు పెన్షన్ వచ్చేలా ఏర్పాటు చేస్తారు. ఇలా అనేకమైన ఉద్యమాలు చేసి గీత కార్మికులకు గుర్తింపు తెచ్చారు మనము కూడా ఆయన ఆశయాలను కొనసాగించాలి . మన వృత్తి కనుమరుగు కాకుండా మనం కాపాడుకోవాలి 68వ సంవత్సరాలు ఆవిర్భవ దినోత్సవం విజయవంతం చేద్దాం. చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ గీత పని వాళ్ళ సంఘం సంగమేష్ రాజేంద్ర జిల్లా అధ్యక్షులు సి నాగప్ప లాయర్ శ్రీనివాసులు నాయి బ్రాహ్మణ గోవిందరాజులు నగర అధ్యక్షులు టిసి భూషణ విశ్వబ్రాహ్మణ లక్ష్మీనారాయణ గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ సహాయ కార్యదర్శులు సంజీవులు లక్ష్మీనారాయణ చిన్న నారాయణస్వామి వడ్డే సంఘం నాయకులు ఆనంద్ పాల్గొన్నారు

## శింగనమల క్రాస్ లో విద్యుత్ స్తంభాలు మరియు బస్ స్టేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



శింగనమల, అక్టోబర్ 21(అనంత ప్రభ)

శింగనమల మండలం తాసిల్దార్ కార్యాలయంలో అర్జీ ఇచ్చుకున్న సింగనమల మండలం ప్రజల రాసుకున్న అర్జీ ఏమనగా అయ్యా సింగనమల మండలం మరకొమ్మ క్రాస్ వద్ద.రాత్రివేళ సింగనమల చుట్టూ పక్కల గ్రామాలకు పోవుటకు ఇక్కడ బస్సు దిగి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే రాత్రి చీకటిలో భయాందోళనకు గురవుతున్నారు అంధకారం లో ఉండ డంతో ప్రయా-ణికులకు అక్కడ దిగాలంటే భయాందోళనకు గురవు-తున్నారు గతంలో పాత మరో కొమ్మ లైట్లు సీసీ కెమెరాలు ఉన్నందున అసాంఘిక కార్యక్రమాలకు పాలు పడుకోకుండా అడ్డుకున్నారు ఇప్పుడు 544హెచ్ డి లో సింగనమల క్రాస్ లో ఇక్కడ బస్సు దిగాలంటే విద్యుత్ దీపాలు లేక ప్రజలు ముఖ్యంగా మహిళలు వృద్ధులు పిల్లలు దివ్యాంగుడు.ఉద్యోగస్తులు కూలీలు విద్యార్థులు ప్రయాణికులు అనేకమంది ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని మరొక మన దిగాల్సిన పరిస్థితి వున్నది సింగనమలకు దిగున గ్రామాలకు బస్సు సౌకర్యం లేక స్థితిలో ప్రజలు అనంతపురం నుండి తాడపత్రి నుండి బస్సులు ఎక్కి దిగాల్సిన పరిస్థితి, వర్షం వచ్చిన తల దాచుకునేందుకు వసతులు లేవు కనుక విద్యుత్ స్తంభాలు మరియు బస్ స్టేషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న సింగనమల మండల ప్రజలు సింగనమల రామ్ చరణ్ యాదవ్, చకరాపేట మంగళ ఆదినారాయణ, బెస్త సుబ్బయ్య,ఓబులేసు, రామాంజనేయులు నారాయణ, నాలప్ప, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకితభావంతో పోలీసులు తమ విధులను నిర్వర్తిస్తారు టూ టౌన్ సీఐ రెడ్డప్ప,వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్,



ధర్మవరం, అక్టోబర్ 21 (అనంత ప్రభ)

ధర్మవరం ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకితభావంతో పోలీసులు తమ విధులను నిర్వర్తిస్తారని టూ టౌన్ సిఐ రెడ్డప్ప వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ , తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు బాగానే గల అమరవీరుల స్తూపం వద్ద, అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ సిబ్బంది, సిఐల ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద ప్రాణాలు అర్పించిన అమ-రవీరులకు ఘన నివాళులు అర్పిస్తూ పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, మాట్లాడుతూ 1959లో భారత్, చైనా సరిహద్దుల్లో విధి నిర్వహణలో అమరులైన భారత పోలీసులను స్మరించుకుంటూ దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న అమరవీరుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. దేశం కోసం సమాజ బాధ్యత కోసం ప్రాణాలర్పించిన అమ-రవీరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. ప్రజాస్వామ్య రక్షణ కోసం అంకితభావంతో పోలీసులు పనిచేస్తున్నారని తెలిపారు. శాంతిభద్రత పరిరక్షణ, పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని తెలిపారు. అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని తెలియజేశారు. దేశంలో శాంతి భద్రతలో పోలీసు పాత్ర కీలక పాత్ర అయిందని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం అనుక్షణం శ్రమించి విధినిర్వహణలో ఇప్పటివరకు అసువులు బాసిన పోలీసుల అమరవీరులు త్యాగం మరువలేనిదని అదేవిధంగా . వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి పోలీసులు ముందడుగు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ కేతన్న, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరాముడు, వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, అక్టోబర్ 21(అనంత ప్రభ)

అనంతపురం ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్ లోని నివాసంలో, తన కుటుంబసభ్యులతో కలిసి దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఉదయం తన నివాసంలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

## అఖిలభారత రైతు కూలీ సంఘం లో చేరిన 30 కుటుంబాలు




శింగనమల, అక్టోబర్ 21(అనంత ప్రభ)

సింగనమల్ల మండల కేంద్రంలో ఆత్మ రామాలయం గుడి దగ్గర న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘమైన అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ.జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో సింగనమల మండలంలోని సిపిఎం పార్టీ చెందిన వారు దాదాపు 30 కుటుంబాలు అఖిలభారత రైతు కూలీ సంఘం లో చేరడం జరిగినది. చేరినవారు, చిన్నమట్లగుంది శ్రీనివాసులు, ఉల్లికలు రమేష్, ఓబిరెడ్డి లక్ష్మీనారాయణ ఆదినారాయణ తదితరులు. పాల్గొన్నారు

## నవంబర్ రెండో తేదీ జరిగే సింగనమల శ్రీ రంగ రాయల చెరువులో తెప్పోత్సవ కార్యక్రమం విజయవంతం చేయండి




శింగనమల, అక్టోబర్ 21 (అనంత ప్రభ)

సింగనమల మండల కేంద్రంలోని ఆత్మ రామాలయ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో భాస్కర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ సింగనమల మండల కేంద్రంలోని దశాబ్దాల నుంచి నిర్వహిస్తున్న సింగనమల శ్రీరంగరాల చెరువు తిప్పొచ్చు కార్యక్రమం జరుపుకుంటున్నారు ఈ సంవత్సరం ఈ కార్యక్రమానికి సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మరియు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని తెలిపారు దశాబ్దాల కాలం నుండి వస్తున్న ఈ కార్యక్రమంలో ఆనవాయుదుగా జరుపుకుంటున్నారు కావున సింగనమల మండల చుట్టుప్రక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో భాస్కర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పేస్వామి రామ్ చరణ్ యాదవ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ,ఎస్టీ, మరియు కేజీ.బీ.వీ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులతో దీపావళి సంబరాలు జరుపుకున్న గోరంట్ల పోలీసులు..



గోరంట్ల , అక్టోబర్ 21 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి సంకల్పంతో గోరంట్ల సీఐ శేఖర్ తన సిబ్బందితో వెళ్లి ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులతో పాటు, కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్యార్థినిలతో కేక్ కట్ చేసి పిల్లలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంచి పెట్టారు. పిల్లల మధ్య సంబరాలు జరుపుకుని వారి చేత టపాసులు కాల్పించి వారిలో సంతోషాన్ని నింపారు. దీపావళి పండుగకు గ్రామాలకు వెళ్లలేకుండా ఉన్న పిల్లలకు తామున్నమంటూ భరోసా కల్పిస్తూ కుటుంబసభ్యులు పాత్ర పోషించారు దీపావళి పర్వదినాన విద్యార్థుల నడుమ ఉంటూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన జిల్లా పోలీసుల తీరు పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

